ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 24.04.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. పశ్చిమ బెంగాల్ లో ఈసారి రాజకీయ మార్పు తథ్యమని, మొదటి దశ ఓటింగ్ సరళిని బట్టి చూస్తే తృణమూల్ కాంగ్రెస్‌కు పలు జిల్లాల్లో పరాజయాలు ఖాయమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.

2. బ్యాంకింగ్ రంగంలో భౌగోళిక విస్తరణ అనేది స్థానిక అవసరాలకు అనుగుణంగా ఉన్నప్పుడే పురోగతి సాధ్యమవుతుందని, ఇది చాలా అవసరమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు.

3. గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి లేకుండా 'వికసిత్ భారత్' కల సాకారం కాదని కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ సహాయ మంత్రి **S P** సింగ్ బఘేల్ అన్నారు.

4. ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన ముగ్గురు రాజ్యసభ ఎంపీలు రాఘవ్ చద్దా, సందీప్ పాఠక్, అశోక్ మిట్టల్ ఈరోజు ఆ పార్టీకి రాజీనామా చేశారు.

**EVE. PM-WB CAMPAIGNING**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ పశ్చిమ బెంగాల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా దక్షిణ 24 పరగణాల జిల్లా, బారుయిపూర్‌లో జరిగిన ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మోదీ... రాష్ట్రంలో రాజకీయ మార్పు తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. మొదటి దశ ఓటింగ్ సరళిని బట్టి చూస్తే అధికార తృణమూల్ కాంగ్రెస్‌కు పలు జిల్లాల్లో ఎదురుదెబ్బలు తగిలే అవకాశం ఉందని, రెండో దశలోనూ ఓటర్లు అదే ఉత్సాహంతో బీజేపీని గెలిపించి అభివృద్ధి చెందిన బెంగాల్

నిర్మాణానికి సహకరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న అక్రమ చొరబాట్ల కారణంగానే స్థానిక యువత ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లాల్సి వస్తోందని, ఈ పరిస్థితి మారాలంటే అధికార మార్పిడి ఒక్కటే మార్గమని ఆయన అభిప్రాయపడ్డారు.

**బైట్ ... నరేంద్రమోదీ**

అలాగే రాష్ట్రంలో మహిళల భద్రత పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేస్తూ ప్రస్తుత ప్రభుత్వం మహిళా వ్యతిరేక ధోరణితో ఉందని విమర్శించారు. జాదవ్‌పూర్ యూనివర్సిటీలో విద్యా ప్రమాణాలు పడిపోతున్నాయని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. వెనుకబడిన వర్గాల సంక్షేమంలో తృణమూల్ ప్రభుత్వం విఫలమైందని అంటూ... బీజేపీ అధికారంలోకి వస్తే ఆ వర్గాల అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

NSD

**SHAH-WB-CAMPAIGN**

పశ్చిమ బెంగాల్ లో అసెంబ్లీ ఎన్నికల మొదటి దశ పోలింగ్ ముగిసిన తర్వాత కేంద్ర హోంమంత్రి అమిత్ షా బీజేపీ విజయంపై ధీమా వ్యక్తం చేశారు. ఉత్తర 24 పరగణాల జిల్లాలోని హింగల్‌గంజ్‌లో జరిగిన ర్యాలీలో మాట్లాడుతూ అమిత్ షా... మొదటి దశలో ఎన్నికలు జరిగిన 152 స్థానాల్లో బీజేపీ సుమారు 110 సీట్లు గెలుస్తుందని పేర్కొన్నారు. అధికార తృణమూల్ కాంగ్రెస్ అవినీతికి, దుష్పరిపాలనకు పాల్పడుతోందని, బీజేపీ అధికారంలోకి వస్తే మహిళలపై అకృత్యాలకు పాల్పడిన నిందితులపై కేసులను తిరిగి విచారిస్తామని హామీ ఇచ్చారు. ఓటు బ్యాంకు రాజకీయాల కారణంగా రాష్ట్రంలోకి అక్రమ చొరబాట్లు జరుగుతున్నాయని, తమ పార్టీ గెలిస్తే దేశ వ్యాప్తంగా కఠిన చర్యలు తీసుకుంటామని అమిత్ షా హెచ్చరించారు.

NSD

**MAMATA-ABHISHEK CAMPAIGN**

పశ్చిమ బెంగాల్‌కు రావాల్సిన 2 లక్షల కోట్ల రూపాయల నిధులను కేంద్రం నిలిపివేసిందని తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆరోపించారు. హౌరాలో జరిగిన ఎన్నికల ర్యాలీలో మాట్లాడుతూ మమతా బెనర్జీ... తమ పాలనలో రాష్ట్రం సురక్షితంగా

ఉందని చెబుతూ, బీజేపీ బెంగాల్‌పై కాకుండా మణిపూర్, నోయిడాలపై దృష్టి సారించాలని సూచించారు. గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి బీజేపీకి సగం కంటే తక్కువ సీట్లు వస్తాయని ఆమె జోస్యం చెప్పారు. తృణమూల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ మాట్లాడుతూ... రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు భవిష్యత్తులో కూడా నిరంతరాయంగా కొనసాగుతాయని అన్నారు.

NSD

**NIRMALA SITHARAMAN**

భౌగోళిక విస్తరణ అనేది స్థానిక అవసరాలకు అనుగుణంగా ఉన్నప్పుడే పురోగతి సాధ్యమవుతుందని, బ్యాంకింగ్ రంగంలో ఇది చాలా అవసరమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. పుణేలో SBI మహారాష్ట్ర ప్రాంతీయ ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ మంత్రి... బ్యాంకులు ఎంతగా అభివృద్ధి చెందినా, సాంకేతికంగా విస్తరించినా వినియోగదారులతో ప్రత్యక్ష సంబంధాలను కొనసాగించడం ముఖ్యమని పేర్కొన్నారు. డిజిటల్ బ్యాంకింగ్, AI వంటివి ఆర్థిక రంగంలో మార్పులు తెస్తున్నప్పటికీ, భావోద్వేగ అవగాహనను కోల్పోకూడదని చెప్పారు. భారత ఆర్థిక వ్యవస్థ గురించి మాట్లాడుతూ... ప్రస్తుత ప్రపంచ సవాళ్ల వల్ల ఎగుమతులపై ప్రభావం పడినప్పటికీ, భారతీయ ఎగుమతిదారులు కొత్త మార్కెట్లను అన్వేషించడాన్ని ఆమె అభినందించారు. "వికసిత్ భారత్ 2047" లక్ష్యానికి అనుగుణంగా బ్యాంకింగ్ వ్యవస్థలో తీసుకురావాల్సిన సంస్కరణల కోసం ఒక కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు ఈ సందర్భంగా మంత్రి ప్రకటించారు.

NSD

**EVE PANCHAYATI RAJ-BAGHEL**

గ్రామాలు, రైతులు, పంచాయతీలు, గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి లేకుండా 'వికసిత్ భారత్' కల సాకారం కాదని కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ సహాయ మంత్రి **S P** సింగ్ బఘేల్ అన్నారు. జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ... ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో ప్రభుత్వ

పథకాల ప్రయోజనాలు నేరుగా ప్రజలకు చేరుతున్నాయని, అవినీతికి తావులేకుండా పారదర్శకంగా లబ్ధిదారులకు సాయం అందుతోందని వివరించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉత్తరాఖండ్‌కు చెందిన గ్రామ పంచాయతీ ప్రతినిధులు యుధ్వీర్ సింగ్ రావత్, భూపేంద్ర రావత్ మాట్లాడుతూ... కేంద్ర పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ తమకు అందిస్తున్న సహకారాన్ని కొనియాడారు. వర్క్ షాప్‌లు, సెమినార్ల ద్వారా తమ సామర్థ్యం పెరుగుతోందని, గ్రామీణ స్థాయిలో పరిపాలన మరింత మెరుగ్గా సాగుతోందని తెలిపారు.

NSD

**REV AAP MPs RESIGN**

ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన ముగ్గురు రాజ్యసభ ఎంపీలు రాఘవ్ చద్దా, సందీప్ పాఠక్, అశోక్ మిట్టల్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. న్యూఢిల్లీలో ఈరోజు మీడియా సమావేశంలో రాఘవ్ చద్దా మాట్లాడుతూ... తాను మరో ఇద్దరు ఎంపీలతో కలిసి బీజేపీలో చేరాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. రాజ్యసభలో ఆప్ ఎంపీల సంఖ్య పది కాగా, అందులో రెండింట మూడొంతుల మంది సభ్యులు తమతో ఉన్నారని, వారంతా బీజేపీలో విలీనం కానున్నట్లు వెల్లడించారు.

**బైట్ ... రాఘవ్ చద్దా**

అవినీతిని అంతం చేస్తామనే ప్రతిజ్ఞతో పుట్టిన ఆమ్ ఆద్మీ పార్టీ, ప్రస్తుతం అవినీతిపరుల చేతుల్లో చిక్కుకుపోయిందని చద్దా ఆరోపించారు. దేశాభివృద్ధి కోసం ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో కలిసి పనిచేయాలని తాము నిర్ణయించుకున్నట్లు చద్దా స్పష్టం చేశారు.

NSD

**GOVT-WEST ASIA BRIEFING**

పశ్చిమాసియాలో మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో దేశ వ్యాప్తంగా గృహ వినియోగ ఎల్‌పిజి సరఫరా సజావుగా సాగుతోందని, ఎక్కడా కొరత లేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. న్యూఢిల్లీలో జరిగిన అంతర్-మంత్రిత్వ శాఖల సమావేశంలో పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ కార్యదర్శి సుజాత శర్మ మాట్లాడుతూ... గ్యాస్ సిలిండర్ల హోమ్ డెలివరీ సౌకర్యం

అందుబాటులో ఉందని, వినియోగదారులు నేరుగా బ్రాంచీలకు వెళ్లకుండా ఆన్‌లైన్ బుకింగ్‌ను ఎంచుకోవాలని సూచించారు. ఈ నెలలో ఇప్పటి వరకు 1.47 లక్షలకు పైగా ఎల్‌పిజి సిలిండర్లు విక్రయించారని, కమర్షియల్ ఎల్‌పిజి సరఫరా కూడా 70 శాతం పునరుద్ధరించబడిందని వెల్లడించారు.

**బైట్ ... సుజాత శర్మ**

అలాగే పోర్ట్స్, షిప్పింగ్ మంత్రిత్వ శాఖ డైరెక్టర్ మన్‌దీప్ సింగ్ రంధావా మాట్లాడుతూ... గల్ఫ్ ప్రాంతంలోని భారతీయ నావికులు సురక్షితంగా ఉన్నారని, గత 24 గంటల్లో భారతీయ నౌకలకు సంబంధించి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని తెలిపారు.

విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి అసీమ్ ఆర్. మహాజన్ మాట్లాడుతూ... పశ్చిమాసియా ప్రాంతంలోని భారతీయుల భద్రత, సంక్షేమంపై ప్రభుత్వం నిరంతరం నిఘా ఉంచిందని, రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదింపులు జరుపుతున్నాయని చెప్పారు. పశ్చిమ ఆసియా సంక్షోభానికి సంబంధించిన పరిణామాలను ఎప్పటికప్పుడు గమనిస్తున్నామని విదేశీ వ్యవహారాల శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ పునరుద్ఘాటించారు.

NSD

**SANJIO::RZ EP-I 24-04-2026**

**EVE. PM-WB CAMPAIGNING**

Prime Minister and senior BJP leader Narendra Modi today asserted that change in West Bengal is imminent. Addressing an election rally at Baruipur in South 24 Parganas district, Sri Modi claimed that the voting trend in the first phase indicated setbacks for the ruling Trinamool Congress in several districts. He appealed to voters to strengthen this trend in the second phase and help build a developed Bengal. Sri. Modi alleged that ruling party sponsored infiltration had forced many youths of the state to seek jobs outside Bengal. He said the issue could be resolved only through political change in the state.

The Prime Minister also accused the present government of being anti-women and said women’s safety remained a matter of concern. Referring to Jadavpur University, he alleged that academic activities were being affected and questioned the steps taken by the state government to protect the institution. He alleged that the ruling Trinamool Congress had

failed to work for backward communities in West Bengal but BJP if brought to power would continue to serve people belonging to these sections.
He said that under the Pradhan Mantri Ujjwala Yojana, eleven lakh LPG connections had been provided in the district, including three lakh to Scheduled Castes and Scheduled Tribes. He added that several other welfare measures had also been implemented by the Centre for these communities. Mr. Modi further alleged that the Trinamool Congress is anti-Dalit and creating obstacles in the implementation of Central welfare schemes in the state.
<><><> **SANDIPON DASGUPTA/ KOLKATA/ MAIL/ 1600**

**SANJIO::RZ EP-I 24-04-2026**
**SHAH-WB-CAMPAIGN**

Union Home Minister Amit Shah expressed confidence of forming the next government in West Bengal after the first phase of assembly elections. Speaking at a rally in Hingalganj, in North 24 parganas Shri Shah claimed the Bharatiya Janata Party is poised to win around 110 of the 152 seats in the first phase. He accused the ruling Trinamool Congress of corruption and misrule, and promised to reopen the cases against those accused of atrocities on women if BJP comes to power. The Home Minister also pledged to end practices such as cut money and nephew tax, and vowed to deliver development projects within five years that he said had stalled for the past 15. He further alleged that vote-bank politics had allowed illegal infiltration into the state, and warned of tough measures nationwide if his party is elected.
<><><> **SANDIPON DASGUPTA/ KOLKATA/ MAIL/ 1651**

**SANJIO::RZ EP-I 24-04-2026**

**MAMATA-ABHISHEK CAMPAIGN**

Trinamool Congress supremo and Chief Minister Mamata Banerjee accused the Centre of withholding two lakh crore rupees owed to West Bengal. Addressing an election rally in Howrah today, she claimed that the state remains in safe hands under her leadership, while suggesting that the BJP should focus its attention on Manipur and Noida. Banerjee also claimed that the BJP would secure less than half the number of seats it won in the previous election. Meanwhile, Trinamool Congress's All India General Secretary Abhishek Banerjee, speaking at a rally in Jagatballavpur, Howrah, launched a sharp attack on the BJP-led central government. He emphasized that the development initiatives undertaken by the party in West Bengal would continue in the coming days and highlighted the state's record of welfare projects.

<><><> **SANDIPON DASGUPTA/ KOLKATA/ MAIL/ 1739**

**SANJIO EP-I 24-04-2026**

**REV AAP MPs RESIGN**

In a big jolt to Aam Aadmi Party, three of its Rajya Sabha MPs Raghav Chadha, Sandeep Pathak and Ashok Mittal have announced to quit the party. Briefing media in New Delhi today, Mr Chadha announced that he will join the BJP along with several other AAP MPs in the Upper House of Parliament. He said, they have decided that the two-third members belonging to the AAP in Rajya Sabha will merge with the BJP.

(**Byte - Raghav Chadha)**

Mr Chadha alleged that the Aam Aadmi party, which was formed with a pledge to end corruption, is now trapped in the hands of corrupt and compromised individuals. He said that they will work together under the leadership of Prime Minister Modi for the nation. He said, in the Rajya Sabha, the Aam Aadmi Party has ten MPs and more than two-thirds of them are with their decision to join BJP. Mr Chadha said that they have already signed and submitted all the documents to the Chairman of the Rajya Sabha.

(**Byte - Raghav Chadha)**

**<><>DIPENDRA/ANUPAM/1624**

**SANJIO::RZ EP-I 24-04-2026**

**NIRMALA SITHARAMAN**

Union Finance Minister Nirmala Sitharaman today stressed that meaningful progress can be achieved only when global expansion is aligned with local needs, especially in the banking sector. She was speaking at the inauguration of the Maharashtra regional local head office of State Bank of India (SBI) in Pune. Highlighting the role of banks, Sitharaman said that even as institutions grow in scale, maintaining close connections with customers remains essential. While digital banking and artificial intelligence (AI) are transforming the sector, she emphasized that direct human interaction and emotional understanding should not be lost.

Speaking on the Indian economy, she noted that its strength lies in a large domestic market with strong consumption. Although exports are crucial for generating value and revenue, current global challenges have impacted them. However, she appreciated Indian exporters for identifying new markets and continuing operations. She underlined that sustained economic growth depends on consistent support to key sectors such as agriculture, manufacturing, services, tourism, and information technology. In this process, banks have a vital role in providing financial backing and stability.

Referring to the vision of "Developed India 2047," Sitharaman said the banking system must evolve to meet future demands. She announced that a committee would be formed to guide necessary reforms and preparedness.

<><><> **MADHAV JAYBHAYE/ PUNE/ MAIL/ 1744**

**SANJIO EP-I 24-04-2026**
**GOVT-WEST ASIA BRIEFING**

Government has said domestic LPG supply across the country is smooth and no dry out has been at any distributor. Addressing an inter-ministerial briefing in New Delhi, Secretary in the Ministry of Petroleum and Natural Gas, Sujata Sharma that Government is ensuring that supplies of domestic LPG continue without any disruption amid the evolving situation in West Asia. She said that home delivery of LPG cylinders are being facilitated and advised consumers to opt online book and avoid rushing to distributor showrooms directly Ms Sharma added that commercial LPG supply has been restored up to 70 percent, and in April so far, over 1.47 lakh LPG cylinders have been sold. She noted that as of yesterday, more than 81 thousand 5 kg cylinders were sold and over 1.33 lakh 5 kg cylinders have been sold so far through

awareness camps.

**S/B- SUJATA SHARMA**

Director in the Ministry of Ports and Shipping and Waterways Mandeep Singh Randhawa said that the Government continues to engage with every stakeholder to ensure the welfare of all Indian seafarers and uninterrupted maritime operations. He informed that Indian seafarers in the gulf region are safe and no incident involving any Indian flagged vessels has been reported in the past 24 hours.

**S/B- MANDEEP SINGH RANDHAWA**

Additional Secretary (Gulf) in the Ministry of External Affairs, Assem R. Mahajan said that Government's efforts are focused on ensuring the safety, security and welfare of the Indian community in the region. He said the Ministry is in constant touch with state governments and Union Territories for information sharing. He further added that the safety of Indian seafarers in the region is of high priority to the government.

**S/B- ASSEM R MAHAJAN**

Spokesperson of the Ministry of External Affairs Randhir Jaiswal said the Ministry is closely following all developments in regard to the West Asia crisis.

**PRIYA/ANAND/1551**

**SANJIO EP-I 24-04-2026**

**EVE PANCHAYATI RAJ-BAGHEL**

Union Minister of State for Panchayati Raj S P Singh Baghel today said that the vision of a 'Viksit Bharat' cannot be realized without the comprehensive development of villages, farmers, panchayats, and the broader rural landscape. He made these remarks while addressing the gathering on the occasion of National Panchayati Raj Day today. The Minister said that inclusive growth at the grassroots level remains essential for national progress.

**BYTE-S P SINGH BAGHEL**

He also noted that the government has undertaken substantial efforts to

improve efficiency and governance delivery. The Minister noted that under the leadership of Prime Minister Narendra Modi, the benefits of various government schemes are increasingly reaching the grassroots. Mr Baghel added that mechanisms such as Direct Benefit Transfer (DBT) have ensured that assistance is delivered directly to beneficiaries, enhancing transparency and reducing leakages.

**BYTE-S P SINGH BAGHEL**

In the celebration of National Panchayati Raj Day today, elected representatives of the Panchayat from various states also participated. A Gram Panchayat Pradhan from Bergani, Tehri Garhwal of Uttarakhand Yudhveer Singh Rawat said that the Panchayati Raj Ministry is providing handholding support to the Panchayats and its representatives. He added that the Direct Benefit Transfer of the schemes has brought transparency and removed corruption.

**BYTE-YUDHVEER SINGH RAWAT (NSD GROUP)**

Another gram Panchayat Pradhan from Kuttha, Chamba Block, Uttarakhand Bhupendra Rawat said that the government through workshops and seminars are strengthening them. He added that these initiatives are improving their efficiency at the village level.

**BYTE-BHUPENDRA RAWAT (NSD GROUP)**

**SAKLEN/1746**